క్లుప్తంగా

అభివృద్ధే లక్ష్యం



సీఎం రేవంత్‌రెడ్డితో శేఖర్ రెడ్డి

దుద్యాల్: మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు శేఖర్ రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హస్నాబాద్ గ్రామంలో నెలకొన్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదనే విషయం గతంలో వార్త పత్రికల్లో రావడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు, దీనికి సీఎం వెంటనే స్పందించి పాఠశాల నిర్మాణానికి 15 గదులకు గాను రూ.1కోటి 65లక్షలు మంజూరు చేశారని గుర్తు చేశారు. శేఖర్ రెడ్డి ప్రస్తుతం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి కంకణం కట్టుకున్నాడని గ్రామస్థులు, నాయకులు చెబుతున్నారు.

కందనెల్లిలో భగవద్గీత పారాయణం



భగవద్గీత పారాయణం చేస్తున్న భక్తులు

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో ఆదివారం ఆంజనేయస్వామి ఆలయంలో భగవద్గీత సంపూర్ణ పారాయణం నిర్వహించారు. తాండూరు పట్టణంలోని గీతా సత్సంగ్ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు భగవద్గీత పారాయణం శ్లోకాలు పఠనం చేశారు. సమితి అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. భగవద్గీత పారాయణం చేయడం వలన యువకులు, చిన్నారుల్లో భక్తిభావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం



పోటీలను ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

అనంతగిరి: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారంలో దివంగత గడ్డం శైలజ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒకరు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముగింపు పోటీలకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ రానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు శ్రీనివాస్, నిర్వాహకులు ముజమిల్, ఫారజ్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు



విరాళం అందిస్తున్న స్వర్ణలత-శివశంకర్ దంపతులు

కుల్కచర్ల: దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాందాస్ నాయక్, చౌడాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మందిపల్ గ్రామానికి చెందిన కొకటం స్వర్ణలతశివశంకర్ దంపతులు మక్తవెంకటాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ. 31వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలన్నారు. సేవాలాల్ ఆలయ నిర్మాణానికి కుల, వర్గ, రాజకీయ అంశాలకు అతీతంగా విరాళం అందజేయడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, లాలు, జాను తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం

కొడంగల్: రెండు రోజుల పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నీటి సరఫరా విభాగం సిబ్బంది తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా గౌరిదేవి పల్లి సంప్ హౌజ్ దగ్గర సాంకేతిక సమస్య ఏర్పడినట్లు తెలిపారు. మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

అర్ధంతరంగా నిలిచిన నిర్మాణం
- పన్నెండేళ్లుగా ముందుకు సాగని పనులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు



మద్వాపూర్‌లోని అంగన్‌వాడీ భవనం

బంట్వారం: మండల పరిధిలోని మద్వాపూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఈ విషయాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారు. పన్నెండేళ్ల కిందట అంగన్‌వాడీ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు జెడ్పీ నుంచి మంజూరు చేశారు. అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు లెంటల్ లెవల్ పనులు నిర్వహించి మధ్యలోనే నిలిపేశారు. ఏళ్ల తరబడి పనులు పూర్తికాకపోవడంతో ఇటుక గోడలే దర్శనమిస్తుంది. అక్కడ మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారై విషసర్పాలు సంచరిస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించి తిరిగి పనులు చేపట్టేందుకు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీకి పక్కాభవనం లేకపోవడంతో చాలా కాలంగా పాఠశల గదిలోనే కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వెంటనే పనులు చేపట్టాలి



పన్నెండేళ్ల కిందట మంజూరైన అంగన్‌వాడీ భవనం నేటికీ పూర్తి కాలేదు. స్లాబ్ కూడా వేయకుండా లెంటల్ దశలోనే ఆపేశారు. చాలా కాలంగా అంగన్‌వాడీ కేంద్రం పాఠశాల గదిలోనే కొనసాగుతుంది. ఇప్పటికైనా దీన్ని పూర్తి చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.
–శ్రీనివాస్, మద్వాపూర్

రోడ్డు సౌకర్యంతోనే గ్రామాలు అభివృద్ధి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్ యాదవ్



మర్పల్లి నుంచి తండాకు వెళ్లే ఫార్మేషన్ రోడ్డు

మర్పల్లి: గ్రామ పంచాయతీల నుంచి అనుభంద గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం ఉంటేనే అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల సురేశ్ యాదవ్ పేర్కొన్నారు. జీపీల నుంచి అలనుభంద గ్రామాలకు సరైన రోడ్డు వసతి లేక తండాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చొరువతో ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ బూచన్‌పల్లి బీటీ రోడ్డు నుంచి జాజుగుబ్బడి తండా వరకు బీటీ రోడ్డు వేసేందుకు రూ.1కోటి 75 లక్షలు, మర్పల్లి బీటీ రోడ్డు నుంచి మర్పల్లి తండా వరకు బీటీ రోడ్డు వేసేందుకు రూ.1కోటి 60 లక్షలు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పనులను టెండర్ ప్రక్రియ పూర్తికాగే త్వరలో ప్రారంభిస్తామన్నారు.

బీసీలకు రిజర్వేషన్ కల్పించండి



కమిటీ అధ్యక్షుడిగా మచ్చేందర్‌కు నియామకపత్రం అందజేస్తున్న కృష్ణ

బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

షాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాందార్‌ఖాన్‌పేట్ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మేకల మచ్చేందర్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కార్యదర్శులుగా రాఘవేందర్, తాజ్, సలహాదారుగా సురేశ్, సభ్యులుగా వినోద్‌గౌడ్, రాజ్‌కుమార్, నందుచారి, శివలింగం, నరేందర్, శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటాయించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ లెక్క తేలడానికి దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమలో బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం



సురేశ్‌గుప్తాను సన్మానిస్తున్న మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు

చేవెళ్ల: ఆర్యవైశ్యులను ఏకం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె సురేశ్‌గుప్తా అన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గందె సురేశ్‌గుప్తాను ఆదివారం చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ఆర్యవైశ్యులను ఏకం చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఆర్యవైశ్యులందరూ కలిసిమెలసి ఉండాలని, సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రభు, మధుసూదన్, సచిన్, రాఘవేందర్, భద్రసేన ఉన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

కొడంగల్: శ్రీ శంకర సేవాసమితి వార్షిక కేలండర్‌ను ఆదివారం పట్టణంలోని నగరేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. పురోహితులు ధరూర్ శ్రీనివాసాచారి, గోపాల శర్మ, వెంకటరామ శర్మ, సభాపతి కుటుంబ సభ్యులు శంకర సేవా సమితి కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన బ్రాహ్మణులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: టీఎస్‌ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీని సంఘం గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుంటానన్నారు. ఈ కార్యక్రమలో రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సంగప్ప, నాయకులు సాయన్న, అఫ్జల్, ఎస్ఎం గౌడ్, కిష్టయ్య, జీఎం రెడ్డి, యండీ రహీం, యండీ అనిఫ్, డేవిడ్ వీఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి: డైరీ ఆవిష్కరిస్తున్న సుధాకర్‌రెడ్డి తదితరులు



కొడంగల్: కేలండర్ ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణులు

రూ.15వేలు ఇవ్వాలి

కొడంగల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15వేలు రైతు బంధు చెల్లించాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటి వరకు రైతు బంధు అమలు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.12వేలు కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే రూ.15వేలు విడుదల చేయాలని సూచించారు.

10న చంద్రగిరిలో వైకుంఠ ఏకాదశి

తాండూరు రూరల్: మండల పరిధిలోని అంతారం అనుబంధ గ్రామం దస్తగిరిపేట్ చంద్రగిరిలో శ్రీదేవిభూదేవి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 10న వైకుంఠ ఏకాదశి నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు వెంకటాచారి శుక్రవార్, రాఘవచారి శుక్రవార్, పురంధరాచారి శుక్రవార్‌లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తేదీ శుక్రవారం స్వామి వారి మేలుకొలుపు, విశేషపూజ అనంతరం శ్రీవారి ఉత్తరద్వారా దర్శనం ఉంటుందన్నారు. అదేవిధంగా 11వ తేదీ శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా సుప్రభాతం, పూజ, అలంకారం హారతి కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. కావున భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

చెరువుకట్ట మరమ్మతు పనులకు శ్రీకారం

దుద్యాల్: మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామ చెరువు కట్ట మరమ్మతు పనులను మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్టపై పెద్దపెద్ద ముళ్లపొదలు పెరగడంతో కట్టపై రాకపోకలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు మరమ్మతు పనులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కుదురుమల్ల మాజీ సర్పంచ్ రఘుపతి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

షాద్‌నగర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రెడ్డి సేవా సమితి నాయకులు ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన రెడ్డి సేవా సమితి నాయకులు ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు మదన్ మోహన్‌రెడ్డి, గుర్రం రవీందర్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

షాద్‌నగర్: మండల పరిధిలోని దూసకల్ గ్రామంలో ఆదివారం డీపీఎల్ (దూసకల్ ప్రీమియర్ లీగ్)ను ప్రారంభించారు. ఈ టోర్నీని షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చటాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత నందారం అశోక్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు ప్రకాశ్‌యాదవ్, మహేందర్, ఖాజా, మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి, నాయకులు శివకుమార్, మహేశ్, శివ, నందు, మాధవరెడ్డి, శ్రీధర్‌గౌడ్, అంజి, హరికుమార్, శ్రీరాం, మల్లేశ్, ప్రేమ్, రమేశ్, నాని, జగన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా విజయ్‌కుమార్



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బొంరాస్‌పేట: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా విజయ్‌కుమార్‌ను నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్‌మాదిగ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాదిగ మాట్లాడుతూ సంఘం వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ కుల వర్గీకరణ కోసం జాతీయ స్థాయిలో పోరాడుతున్నారని గుర్తు చేశారు. దీనికి ప్రతీఒక్కరి మద్దతు అవసరమన్నారు. మండల అధ్యక్షుడిగా రేగడిమైలారానికి చెందిన చెవిటి విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. కోకన్వీర్లుగా డి.జనార్దన్, లక్ష్మణ్, గోవర్దన్, జిల్లా కళాఅధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. మండలం, గ్రామాల్లో త్వరలోనే ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని నూతన అధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి మహాజన సోషలిస్టు జిల్లా అధ్యక్షుడు ఆనంద్, మండలంలోని పలు గ్రామాల నాయకులు డప్పు వెంకటయ్య, గ్రామ కమిటీల నాయకులు ప్రశాంత్, అంబేడ్కర్ సంఘం రఘుపతిరాజు, రాజు, అనిల్, శేరి సాయిలు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటా

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ: కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవరు అధైర్యపడొద్దని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని గుండాల తండాలో ఇటీవలే ఇందిరమ్మ ఇంటి సర్వేలో జరిగిన ఘర్షణలో గాయపడిన కార్యకర్తలను హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గ్రామాల్లో ఏదైన సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎలాంటి గొడవలు, అల్లర్లు సృష్టించొద్దనిసూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, నేతలు రాంచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి



దేవాలయంలో వెండి బహూకరిస్తున్న మాదిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి కుటుంబసభ్యులు

మొయినాబాద్, రూరల్: ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని అమ్డాపూర్ రక్తమైసమ్మ దేవాలయ చైర్మన్, మాజీ సర్పంచ్ గుంటం నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమ్డాపూర్ రక్తమైసమ్మ దేవాయానికి శంషాబాద్ మండల పరిధిలోని రాళ్లగూడకు చెందిన మాదిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి 3 కిలోల కవచారుని అమ్మవారి రూపాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు ఎంతో మహిమగలవారని, కోరిన కోర్కెలు తీర్చే తల్లీ అని పేర్కొన్నారు. వారిని ఆలయ చైర్మన్ నర్సింహారెడ్డి, గ్రామస్తులు సాయిపాల్‌రెడ్డి, అర్చకుడు అంజన్నశాస్త్రి ఘనంగా సన్మానించారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి



మాట్లాడుతున్న భూపాలచారి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలచారి

కొందుర్గు: త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి సూచించారు. ఈ సందర్భంగా చౌదరిగూడలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల తరఫున ఉంటూ ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, మండల కమిటీ అధ్యక్షుడు కురుమయ్య, నాయకులు కృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంపీని కలిసిన నాయకులు



మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డితో నాయకులు

చేవెళ్ల: రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీని గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఆయన నివాసంలో కలిసిన నాయకులు శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారితో చేవెళ్ల రాజకీయాలపై చర్చించారు. నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాచాటాలని తెలిపారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.ఆగిరెడ్డి, మొయినాబాద్ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కాలె శ్రీకాంత్, దామరగిద్ద మాజీ సర్పంచ్ ఆర్ మధుసూదన్‌గుప్తా, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సహకరించాలి

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు



ఆలయానికి రథాన్ని అందజేస్తున్న వెంకటేశ్‌గుప్తా

షాద్‌నగర్: దేవాలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. ఆదివారం పట్టణానికి చెందిన ఆకుల వెంకటేశ్‌గుప్తా, అరుణ దంపతులు పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయానికి టేకులతో తయారు చేయించిన అంతరాలయ రథాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భగవంతుడికి సేవచేస్తే ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంతో పురాతనమైన వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. వెంకటేశ్, అరుణ దంపతులు తన కుమారుడు కీర్తిశేషులు రాఘవేందర్ జ్ఞాపకార్థం దే వాలయానికి రథాన్ని అందజేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో భక్తులు పలబట్ల బాల్‌రాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, సా యిఈశ్వర్‌రెడ్డి, సూరిశెట్టి నర్సింహాగుప్తా, భూపాల్ పాల్గొన్నారు.